కథ

# తెలుగును మరచి...

పి.సుభాషిణి

అయిష్టంగానే టీవీ రిమోట్ నొక్కాను.

ఒకప్పుడు న్యూస్ చానల్స్ చూడడమంటే చాలా ఇష్టం. ఇప్పుడు మాత్రం ఏదో తెలియని ఇబ్బందికర భావం. కానీ చూడకుండా ఉండలేను.

"...దాడి చేసిన ఉగ్రవాదుల శవాలు దిక్కు మొక్కు లేకుండా పడి ఉన్నాయి. కన్నవారెవరో తెలియదు. ఆ ఉగ్రవాదులు తమ దేశస్థులే కాదని పాకిస్తాన్ అంటుంటే, అలాంటి నరహంతకులను తమ శ్మశానంలో పూడ్చిపెట్టడానికి ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించలేమని ముస్లిం పెద్దలు అంటున్నారు.. బ్రతికుండగానే కాదు శవాలయ్యాక కూడా ఉగ్రవాదులు తమకు ఇబ్బందులు సృష్టిస్తున్నారంటున్నారు పోలీసులు..."

న్యూస్ మీద ధ్యాస నిలువలేదు. మనసంతా బరువెక్కింది.

'ఆ ఉగ్రవాదులది ఎంత నీచమైన బ్రతుకు? కన్నవారు ముఖం చాటేశారు. పుట్టిన గడ్డ 'వీడు నా బిడ్డ కాదంటోంది' మతం శవాలను కూడా దగ్గరకు రానివ్వడం లేదు. మనిషి చనిపోతే మోయడానికి నలుగురు కావాలి. వీళ్లని ఒకరిద్దరు పట్టుకుని లాగి పడేస్తున్నారు'

ఉగ్రవాదుల గురించి ఆలోచిస్తుంటే మనసు నాకే ఎదురుతిరిగి ప్రశ్నించింది. 'ఇప్పుడు నీకు మాత్రం 'నా' అనే వాళ్లున్నారా? నీ చుట్టూ ఉండేవాళ్లు నిజంగా నిన్ను ప్రేమించే వారేనా?'

మనసు ప్రశ్నించిందనే కాదు, నాకూ ఈమధ్య తరచుగా కలిగే అనుమానమే అది. 'అవును మరి! మనుషులను పట్టించుకోవడం మానేసి' 'డబ్బు'ని ప్రేమించడం మొదలుపెట్టగానే నేనూ ఆ మనుషులకు దూరం కాలేదా?... అయ్యాను. ఐతే అలా నేనెంత దూరమయ్యానో దొంగలా వారి ముందు నిలబడ్డాకే తెలిసింది. అంతేకాదు అనేక జీవిత సత్యాలు నాకప్పుడే తెలిశాయి.

అసలు నా గురించి నాకు తెలిసేలా చేసింది ఆ ఎసిబి దాడి!

కళ్లు మూసుకున్నాను. 'ఎందుకు పుట్టాంరా' అని అనిపించేంత అవమానం కలిగిన సంఘటన మనసులో కదలాడితే మనసు పిండేసేంత బాధ కలుగుతుంది. మనుషులకు దూరంగా పారిపోవాలనిపిస్తుంది.

నేనలా దూరంగా పారిపోయే వచ్చాను. నా చుట్టూ ఏకాంతం కదలాడేలా చూసుకుంటున్నాను. నా ఈ ప్రపంచంలో పుస్తకాలే తోడు.

టి.వి. న్యూస్ మనసుకి కష్టం కలిగించడంతో దాన్ని ఆఫ్ చేసి, పుస్తకం అందుకున్నాను.

చిన్నపిల్లలు చదివే కథల పుస్తకం అది.


ఓ కథ చదివాను.

మనసులో ఏదో అలజడి. తప్పు ఎక్కడ జరిగిందో తెలుస్తున్న భావం.

అప్పుడే అమ్మ హాల్లోకి వచ్చింది. ఆమెకేసి చూస్తూ ప్రశ్నించాను.

"మమ్మీ! చిన్నప్పుడే ఈ స్టోరీ నా చేత చదివించలేదెందుకని?"

"ఏ స్టోరీ?"



"అదే... ఒక వేటగాడు దారిన వెళ్లే వారందర్నీ దోచుకుంటుంటే, ఒక యోగి "నువ్వు చేసే ఈ పాపంలో నీ భార్యాబిడ్డలు పాల్పంచుకుంటారేమో అడిగిరమ్మంటే...."

అమ్మ నా మాటలు మధ్యలోనే కట్ చేసింది. ".... నీ సంపాదనలోనే తప్ప నీ పాపంలో మేమెందుకు పాల్పంచుకుంటాం" అంటారు. ఆ కథే కదూ?" అడిగింది.

"అవును"

"నలభై రెండేళ్ల కొడుకు తల్లిని "నాకా కథ చదవమని చెప్పలేదేంటే" అని ప్రశ్నిస్తే ఆ తల్లి వెంటనే ఏమని జవాబిస్తుంది?! ఐతే అమ్మ నా మనసులోని వేదన ఎంతో కొంత అర్థం చేసుకున్నట్టుంది. అందుకే కాబోలు జాలిగా చూసింది. కొద్దిసేపటి తర్వాత పెదవి విప్పింది.

"రవీ!.. నిన్ను స్కూల్‌కి పంపేప్పటికి అప్పుడప్పుడే ఇంగ్లీషు మీడియం చదువులు మొదలయ్యాయి. ఇంగ్లీష్ చదువులు చదివితే పెద్ద ఉద్యోగాలొస్తాయన్న ఆశ. అందులోనూ స్కూల్ కాంపౌండ్‌లో తెలుగు మాట్లాడితే ఫైన్ వేసే వాళ్లు. అందుకే అప్పట్లో పిల్లలకు తెలుగు కథలు, పద్యాలు చెప్పాలన్నా, చదివించాలన్నా భయమేసేది."

నేను వెంటనే అన్నాను. "చాలా తప్పు చేశారమ్మా"

అమ్మ కాసింత ఆశ్చర్యంగా "తప్పేంటి?" ప్రశ్నించింది.

"ఇదిగో నేనిప్పుడు చదువుతున్నానే - ఈ నీతి కథలు, జాతర కథలు, వేమన పద్యాలు, సుమతీ శతకం, నరసింహ శతకం, పురాణాలు, భగవద్గీత - వీటిని చిన్నప్పుడే చదివించకుండా తప్పు చేశారు"

"అది కాదురా! కథలు చదివితే ఏమొస్తుంది అనుకునే వాళ్లం. పద్యాల వలన ప్రయోజనం ఉంటుందనుకోలేదు. గొప్ప ఉద్యోగాలు రావాలంటే, ఇంగ్లిష్ చదువులు తప్పనిసరి అనే వాళ్లు.

అమ్మ కూడా తప్పు ఎక్కడ జరిగిందో అర్థం చేసుకు

న్నట్టుంది. కాబట్టి సంజాయిషీ ఇస్తున్నట్టు చెపుతోంది. ఐనా నేను మాత్రం చేతులు కాలాక ఆకులు పట్టుకున్నట్టు అనర్థం జరిగిపోయాక లోకాన్ని అర్థం చేసుకుని ప్రయోజనమేముంది?

తల్లి గర్భము నుండి - ధనము తేడెవ్వడు
వెళ్లిపోయేడినాడు - వెంటరాదు
లక్షాధికారైన - లవణమన్నమే కాని
మెరుగు బంగారంబు - మ్రింగబోడు.
కూడబెట్టిన సొమ్ము - కుదువబోడు
పొందుగా మెరుగైన - భూమి లోపల బెట్టి
దాన ధర్మము లేక - దాచి దాచి
తుదకు దొంగలకిత్తురో - దొరలకవునో
తేనె జుంటీగ తియ్యవా - తెరువరులకు

-అని నరసింహ శతకంలో చెప్పినట్టు, ముందే కాసింత జ్ఞానం నాకుండి డబ్బు సంపాదిస్తూ విర్రవీగడమే కాని, దానిని నేనెందుకు సంపాదిస్తున్నా నన్న ప్రశ్న నాలో కలిగి ఉంటే?! దాచింది దొంగలకో, దొరలకో ఇవ్వవలసి వస్తుందన్న సత్యం తెలిసి ఉంటే?!... నాకిప్పుడీ పరిస్థితి వచ్చేది కాదు.

అలా అజ్ఞానినయ్యాను కాబట్టే నగరం వదిలి పుట్టిన ఊరు తలదాచుకోవడానికి వచ్చాను. భార్యాబిడ్డలు ఛీదర ఛీత్కారాలు ఎదుర్కొంటున్నాను.

ఎందుకిలా అంటే ఏం చెప్పను?!

ఊహాతీత పరిణామాలు ఎదురయ్యే వరకూ ప్రతి ఒక్కరూ అంతా తను ఊహించినట్టుగానే జరుగుతుందనుకుంటారు.

ఆ గంట వరకూ నేనూ అలాగే అనుకున్నాను.

ఒక్క గంట వ్యవధిలోనే నా జీవితం చేజారి....పోయింది.

☆ ☆ ☆

టౌన్ ప్లానింగ్‌లో అసిస్టెంట్ ప్లానర్‌గా ఉద్యోగం. మంచి జీతం, ఆ జీతానికి పదిరెట్లు పై సంపాదన.

'పై సంపాదన' ఆశించటం తప్పుకదా అంటే, 'జీతంతోపాటు గీతం' ఎంతొస్తుంది?' అని అడిగే సమాజంలో నేనూ ఓ భాగం. మంచి లక్షణాల కన్నా, 'మనీ' చూసి గౌరవించే వ్యక్తులు, అవసరార్థం దగ్గిర చేరే వ్యక్తులే నా చుట్టూ చేరారు.

ఇంద్ర భవనం లాంటి ఇల్లు కట్టాను. ఖరీదైన కార్లు



## కౌష సంతోషం

హిందీలో గ్రూప్ డాన్సర్ స్థాయి నుంచి తెలుగులో హీరోయిన్, ఐటమ్‌గాళ్ వరకూ ఎదిగిన రొమాంటిక్ భామ కౌషకి ఊర్మిళ నటించిన 'రంగీలా' సినిమా అంటే బోల్డు ఇష్టంట. ఎందుకంటే తన జీవితంలోనూ దాదాపు అలాంటి మలుపులే వున్నాయంటుంది. 'మన్మధుడు' సినిమాలో గ్రూప్ డాన్సర్‌గా చేయడానికొచ్చిన తనకి 'ప్రేమాయనమః' సినిమాలో హీరోయిన్ చాన్స్ రావడం అదృష్టమేననీ అయితే ఆ సినిమా ఫ్లాప్ కావడం కాస్త నిరాశను మిగిల్చిందనీ అంటుంది. అయితే ప్రస్తుతం తనకున్న ఆఫర్లతో తను ఎంతో హేపీగా వున్నానంటుంది కౌష.

కొన్నాను. భార్యకు ఒంటి నిండా నగలు తగిలించాను. లాకర్లలో క్యాష్ కట్టలు పెట్టాను. కొడుకు, కూతురు కోరినంత ఖర్చు పెట్టుకునేలా క్రెడిట్ కార్డులిచ్చాను. "ఇదీ జీవితం" అనుకున్నాను.

సాఫీగా సాగుతున్నంత వరకూ ప్రతి
జీవితం అనుకుంటాడు. కానీ ఏ మని
చివరి వరకూ సాఫీగా సాగదు. ఏదో జరు
మనిషి మనుగడనే ప్రశ్నార్థకం చేస్తుంది.

మరో గంటలో పెద్ద బిల్డర్ లక్ష రు
తెచ్చిస్తానన్నాడు. ఆ డబ్బు కోసం ఎదు
న్నాను.

గంట వ్యవధిలో ఏం జరగబోతుం
తెలుసు?!

అతడొచ్చాడు. డబ్బు నా ముంద
అం..దు..కుం..టు..న్నా..

నలుగురు వ్యక్తులు నా చేయి పట్టుకు
కెమెరా చేతపట్టుకున్న మరో వ్యక్తి
చ్చాడు.

☆ ☆ ☆

గంట వ్యవధిలోనే - ఏడెనిమిది చో
నిరోధక శాఖ దాడి చేసింది.

స్వగ్రామంలో అమ్మానాన్నల ఇల్లు,
దలో అత్తమామల ఇల్లు. హైదరాబా
కాపురం ఉంటున్న హౌస్, ఫామ్ హౌస్
త్రుల గృహాలు - వాళ్లు ఒక్కటీ వదల్లే
డబ్బు కట్టలు బయటపడ్డాయి. స్థలాల దా
వెలుగు చూశాయి. జ్యువెలరీ షాపునే ఇ
కున్న వైనం బయటపడింది. కెమెర
మంటూనే ఉన్నాయి. బ్రేకింగ్ న్యూస్‌లో
బయటకు పొక్కింది. కాసేపటికే లైవ్ క
స్థాయికి నా స్థితి చేరుకుంది.

మర్నాడు డైలీ పేపర్స్‌లో హెడ్డింగ్స్ ఆ
"పట్టుబడ్డ తిమింగలం'
'లంచాల రవీంద్రుడికి చెక్'
'జీతం పాతిక వేలు - ఆస్తి పాతిక

కనీసం ఇరవై నాలుగు గంట
సోదాలు జరిగితే, అంత సమయం న
తాజా కబుర్లు ప్రసారమవుతూనే ఉన్నా
బడ్డ సొమ్ము లెక్కకట్టడానికి మరో ఇర
గంటలు అవసరపడితే ఛానల్స్ ద్వార
నా పేరు రాష్ట్రమంతా మారుమ్రో
రూపం, భార్యాబిడ్డలు, విజువల్స్, ఇళ్ల
సొమ్ము రాష్ట్రంలోని ప్రతి ఒక్కరూ చూ

ప్రతి మనిషి తన తప్పు బయటప
అనుకుంటాడు. ఒకవేళ బయటపడి
మాలు ఎలా ఉంటాయో ఊహించలేడ

ఊహాతీత అనుభవాలు మొదటిసా
వంలోకి వచ్చాయి.

నా ముందు నిలబడడానికే భయ

నా ఎదుట నిలిచి "ఇలా చేశారేంటి దా
వరకూ నన్ను గొప్పవాడిగా చూసిన నా ఫ్రెండ
ఎంత చీప్‌గా చూస్తున్నారో తెలుసా? నాకు
ట్లింగ్‌గా ఉంది. నువ్వలా చేయకుండా ఉండా

విచ్చలవిడిగా డబ్బు ఖర్చుపెడుతున్నప్పుడు, ఆ డబ్బు ఎక్కడ నుండి వచ్చిందో తెలియదా... తెలుసు! కానీ ఆనందాలు, సౌకర్యాలు అందుకోవడం హక్కు. అసౌకర్యం కలిగితే ఆ మూలాల్నే తెంచుకోవాలనుకోవడమూ మానవ నైజం. ఆ మానవనైజానికి నా కొడుకూ అతీతుడు కాదు.

సాకేత్ మనసులోనిది వెళ్లగ్రక్కాడు. కానీ స్రవంతి...నా ముద్దుల కూతురు మూడు రోజులు నాతో మాట్లాడలేదు. ఇక భరించలేక నేనే పలకరించాను. "ఏమ్మా! డాడీతో మాట్లాడడం మానేశావేం?"

"సారీ డాడీ!... మీరు నా డాడీ అని చెప్పుకోవాలంటేనే సిగ్గేస్తోంది. ఎవరైనా గొప్ప పనులు చేసి, తనతో పాటు కుటుంబాన్నీ లోకానికి పరిచయం చేయాలనుకుంటారు. మీరేమో దొంగలా దొరికిపోయి, మమ్మల్ని దొంగల కుటుంబంగా మార్చేశారు. ఇప్పుడు రోడ్డు మీద ముఖమెత్తుకుని తిరగలేకపోతున్నాం. ఎవ్వరితో మాట్లాడలేకపోతున్నాం... ప్లీజ్! నాతో మాట్లాడదానికి ప్రయత్నించకండి."

రక్తం మరిగి నరాల్నీ కరిగించేస్తున్నంత బాధ.

".... నా ముద్దుల కూతురు పెళ్లి బంధుమిత్రులెవరూ చేయనంత ఘనంగా చేయాలని కలలు కంటుండేవాడిని. అమెరికా సంబంధం చేసి, నేనూ అప్పుడప్పుడు అక్కడికి వెళ్లి వస్తుండాలని ప్లాన్.

కలలకూ, వాస్తవానికి మధ్య వంతెన వేసుకోవడం నేను మర్చిపోయాను. నేను చేసిన అతి పెద్ద తప్పు అదే... వాస్తవ లోకం ఎలా ఉంటుందో ఎవరూ నాకు చెప్పలేదు. నాకు ఆ జ్ఞానమే లోపించింది...."

కట్టుకున్న భార్య కూడా మనసులోని కష్టం బయట పెట్టింది.

"ఇంట్లో శవం లేచినప్పటి కన్నా ఘోరంగా ఉన్నాయండి పరామర్శలు. వాటిని పరామర్శలనాలో, కూపీ లాగడం అనాలో నాకర్థం కావడం లేదు.

.....మీ వారిని అరెస్ట్ చేశారా? ఉద్యోగం నుండి సస్పెండ్ చేశారా? ఆస్తి మొత్తం స్వాధీనం చేసుకున్నారా? ఇక జీతమైనా వస్తుందా? సగం జీతంతో అసలెలా బ్రతుకుతారు?!.... ఇవి ప్రశ్నలు కావు, సూదుల్లా గుచ్చుటం!.... నాకైతే ఇప్పుడీ ఇంట్లో ఉండాలనిపించడం లేదు.."

"ఎక్కడి కెళ్దాం?"

"ఎక్కడికో ఎందుకు - మీ ఊరెళ్దాం"

నా మనసులోనూ అదే ఆలోచన మెదలాడుతోంది. కేసు కోసం కోర్టుకి హాజరైతే సరిపోతుంది. "అలాగే" తలూపాను.

అలా పల్లెకు చేరాం.

సమాచార విప్లవంతో గ్రామాలు కూడా విషయ సేకరణలో ముందున్నామన్న విషయం ఇక్కడికి వచ్చాకే తెలిసింది.

"ఏరా రవి! నిన్ను నీ ఇంటిని రోజంతా టీవీలో చూపించారు కదరా."

అవతలి వ్యక్తి వ్యంగ్యంగా కాదు, పలకరింపుగా అనుకునే అలా అని ఉండొచ్చు. కానీ అవతలి వారి ముందు దోషిగా నిలబడిన ఫీలింగ్ తనది.

"కోట్లు మింగిన తిమింగలం, అవినీతి చేప, దొరికిన దొంగ - అంటూ రకరకాల పేర్లతో నిన్ను టీవీల్లో చూపిస్తుంటే, మేము చాలా బాధపడ్డాంరా."

మిత్రులు ఓదార్చాలనే అలా అన్నా, నేను చేసిన తప్పును, వేలెత్తి చూపించడమూ కనిపిస్తోంది.

ఇప్పుడిప్పుడే నాకు మరో విషయమూ అర్థమవుతోంది. మంచి చేసిన వ్యక్తి చుట్టూ అందరూ గుమిగూడి "తమవాడు" అని నెత్తికెత్తుకుంటారు. చివరికంటా నిలుస్తారు. అదే తప్పు చేస్తే - చేసినంత సేపు పక్కనే ఉండి అన్నీ అందుకుంటారు. తప్పు బయటపడితే అతడినే ముందుంచి తప్పుకుంటారు. ఒకవేళ దగ్గర ఉండక తప్పని పరిస్థితైతే నిందిస్తూ తప్పునిసరి అన్నట్లు భరిస్తారు.

ఆ ఉగ్రవాదులకు జరిగింది, నాకు జరుగుతున్నదీ అదే!

ఐతే ఉగ్రవాదాన్ని ప్రేరేపించే 'బోధనా' ఉంది.

అలాగే మానవ నైజం, జీవన సత్యాలు చెప్పే జ్ఞానమూ ఉంది.

చిన్నప్పుడు నేను పొందలేకపోయింది ఆ జ్ఞానమే!

☆ ☆ ☆

సాయంత్రంగా ఇంట్లోంచి బయటకు నడిచాను.

ఒకప్పుడు ఆ దారమ్మట వెళ్తుంటే, అందరూ నాకేసి గౌరవంగా, ఆరాధనగా చూస్తున్నట్టనిపించింది. ఇప్పుడు అందరూ జాలిగా అసహ్యంగా చూస్తున్నట్టనిపిస్తోంది. కొద్ది దూరం వెళ్లాక ఆగాను. కాన్వెంట్‌లో ఈవెనింగ్ ట్యూషన్ క్లాసెస్ కాబోలు జరుగుతున్నాయి. ఐదేళ్ల పిల్లలు రైమ్స్ చెపుతున్నారు.

జానీ జానీ - ఎస్ పప్పా

ఈటింగ్ షుగర్ - నో పప్పా

టెల్లింగ్ లైస్ - నో పప్పా

ఓపెన్ యువర్ మౌత్ హ్హాహ్హాహ్హా!

పిల్లవాడు చక్కెర తింటూ తండ్రి దగ్గర దొరికిపోయి నవ్వేయొచ్చు. కానీ సమాజం ముందు తప్పు చేస్తూ దొరికిపోతే?!

లోపలికి, వెళ్లాలా వద్దా అని తటపటాయించినా, ఇక ఆగలేక అడుగులు ముందుకేశాను. టీచర్ ముందు నిలబడి పలికాను. "మీరు బ్రతకనేర్పిన చదువులే కాదు, జీవితానికి అర్థం, పరమార్థం చెప్పే చదువులూ బోధించండి."

అతడు కాస్త కంగారు పడి ఆ తర్వాత స్థిమిత పడి అడిగాడు.

"జీవితానికి అర్థం, పరమార్థం చెప్పే చదువులా?!... ఏమిటవి?!..." నేను ఆగకుండా చెపుతూనే ఉన్నాను.

"ఎప్పుడు సంపద కలిగిన
నప్పుడు బంధువులు వత్తురది ఎట్లన్నన్
దెప్పలుగ జెరువు నిండిన
గప్పలు పదివేలు జేరు గదరా సుమతీ!"

"అల్పుడెపుడు బల్కు నాడంబరముగాను
సజ్జనుండు బల్కు చల్లగాను
కంచుమ్రోగునట్లు కనకంబు మ్రోగునా?
విశ్వదాభిరామ! వినురవేమ!

★

